మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
30 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# నిరుపేద గిరిజన విద్యార్థుల విద్యకు జవ్వాది కుటుంబం అండ

## – బాలికల విద్యార్థి నిలయానికి రూ.25 వేల విలువైన ఇన్వర్టర్ వితరణ

## –దాతృత్వంలో ఆదర్శంగా నిలుస్తున్న జవ్వాది కుటుంబ సభ్యులు, మిత్రులు

**చర్ల, అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో నిరుపేద గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి జవ్వాది కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారి చదువులకు అండగా నిలుస్తున్న దాతల సేవలు మరువలేనివని కొనియాడారు.

రాష్ట్రంలోనే తొలిసారిగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బాలికల విద్య కోసం చర్లలో ఏర్పాటు చేసిన శబరి బాలికా విద్యార్థి నిలయానికి హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి జవ్వాది ప్రశాంత్, ఆయన స్నేహితులు రూ.25 వేల విలువైన ఇన్వర్టర్, బ్యాటరీ, స్టాండ్, ఎల్ఈడీ బల్బులను బుధవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా శబరి బాలికా నిలయం కార్యదర్శి బండా స్వరూపరాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆశాలత మాట్లాడారు.

జవ్వాది ప్రశాంత్, ఆయన స్నేహితులు ప్రతి ఏటా కొమరం భీం విద్యార్థి నిలయానికి సహాయం అందించడం సంతోషకరమన్నారు. గతంలో విద్యార్థుల అవసరాల కోసం 30 ట్రంకు పెట్టెలతో పాటు రూ.25 వేల విలువైన ఇన్వర్టర్, బ్యాటరీని అందించారని గుర్తుచేశారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు చేసిన శబరి బాలికా విద్యార్థి నిలయానికి ఇన్వర్టర్ అవసరమని కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ ద్వారా తెలుసుకున్న ప్రశాంత్, తన స్నేహితులతో కలిసి వెంటనే స్పందించి అవసరమైన పరికరాలను అందజేయడం అభినందనీయమన్నారు.



**విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.30 లక్షల విలువైన స్థలం వితరణ**

జవ్వాది ప్రశాంత్ తల్లిదండ్రులు జవ్వాది కోదండ రాంబాబు, సుమతిరామ్ దంపతులు, ఆయన సోదరుడు శ్రీకాంత్, లావణ్య దంపతులు సైతం బాలికల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ఆశాలత తెలిపారు. శబరి బాలికా విద్యార్థి నిలయం నిర్మాణం కోసం రూ.30 లక్షల విలువైన 10 సెంట్ల స్థలాన్ని, భవన నిర్మాణానికి రూ.50 వేల నగదును వితరణగా అందించారని పేర్కొన్నారు.

అంతేకాకుండా, శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తమ నివాసంలోనే బాలికా విద్యార్థి నిలయాన్ని ఉచితంగా నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించి తమ ఉదారతను చాటుకున్నారని కొనియాడారు. తల్లిదండ్రుల సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి కుమారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు సైతం విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడటం గర్వించదగ్గ విషయమన్నారు.

**దాతల సహకారంతోనే విద్యార్థుల అభ్యున్నతి**

వనవాసీ కళ్యాణ పరిషత్ నిరుపేద గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తోందని ఆశాలత తెలిపారు. ఈ సంస్థ ప్రభుత్వ సహాయం లేకుండా దాతల విరాళాలతోనే విద్యార్థి నిలయాలను నిర్వహిస్తోందని వివరించారు. దాతలు తమకు తోచిన విధంగా సహకరించి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు.

దాతల సహకారంతో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులు వారి సేవలను ఎప్పటికీ మరచిపోకుండా, దాతల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిరుపేద గిరిజన విద్యార్థులకు అండగా నిలుస్తున్న జవ్వాది కుటుంబ సభ్యులు, వారి మిత్రులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జవ్వాది మురళీకృష్ణ, వేములపల్లి ప్రవీణ్‌బాబు, బుటారి సుజాత, తోలెం వరలక్ష్మి, సోడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం గ్రామంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

**కారేపల్లి అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు సింగరేణి మండలం మాదారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాదారం. సర్పంచ్ ఉమా నరేష్ ఆధ్వర్యంలో అభిమానులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలు నిర్వహించారు. మాదారం రామాలయం ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన ఈ వేడుకల్లో సుమారు 300 మంది యువకులు, పీఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ వెనుకడుగు వేయకుండా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**20 కిలోల భారీ కేక్ ప్రత్యేక ఆకర్షణ**



వేడుకల్లో 20 కిలోల భారీ కేక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ విజ్ఞప్తి మేరకు మాజీ ఎంపీటీసీ బాగా రూపా నాగేశ్వరరావు దంపతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన కానుకగా ఈ భారీ కేక్ను అందించారు. కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాప్రతినిధులు, అభిమానులు శ్రసన్నకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా నరేష్, ఉపసర్పంచ్ లాలూమంగ, వార్డు సభ్యులు అజ్మీర శారద, అజ్మీర బానోత్ సౌందర్య, నాగేష్, అజ్మీర బాలాజీ, పాయం మునిందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కిలారి అప్పారావు, లక్ష్మీనారాయణ, గుర్రం నరసయ్య, ఎస్కే బందేలి, గుర్రం కిట్టు, భాగం చింటూ, బట్టు నరసయ్య, బానోత్ కోటేశ్వరరావు, సీపీఐ నాయకుడు బట్టు సంఘయ్య, సీపీఎం నాయకులు తుమ్మోజు రామూర్తి, పొట్లకాయల రమేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, న్యూ డెమోక్రసీ నాయకుడు రావుల నాగయ్య, గ్రామ పెద్దలు కుర్ర శ్రీనివాసరావు, తన్నీరు కోటయ్య, చాగంటి నాగేశ్వరరావు, చిలుకూరి వెంకన్న, అజ్మీర మూతిలాల్, భూతం రామచందర్, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో.. బాయిలర్ చికెన్!

## – దాణా నుంచి విక్రయం వరకు తనిఖీలు చేపట్టాలి.. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యమెందుకు ?

**సత్తుపల్లిఅక్టోబర్ 29 మీ వార్త ఆర్ సి**

ప్రొటీన్ల కోసం చికెన్ తింటున్నారా? అయితే మాంసం నాణ్యత, పరిశుభ్రతపై అప్రమత్తంగా ఉండాలి. బాయిలర్ కోళ్ల పెంపకం, దాణా నాణ్యత, మాంసం నిల్వ, విక్రయాలపై పర్యవేక్షణ అవసరమనే చర్చ వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. మార్కెట్లో విక్రయించే చికెన్ నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**చికెన్‌తో అనారోగ్య ముప్పు!**

కలుషితమైన లేదా సరిగ్గా ఉడకని చికెన్ తినడం వల్ల సాల్మొనెల్లా, క్యాంపిలోబాక్టర్ వంటి బ్యాక్టీరియాల కారణంగా ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం, వాంతులు సంభవించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. చిన్నపిల్లలు, వృద్ధుల్లో కొన్ని ఇన్ఫెక్షన్లు తీవ్రంగా మారే ప్రమాదం ఉంది.

**తనిఖీలు ఎక్కడ?**



పౌల్ట్రీ ఫారాల్లో దాణా నాణ్యత, కోళ్ల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడంతోపాటు చికెన్ దుకాణాలు, హోటళ్లలో పరిశుభ్రతపై అధికారులు తనిఖీలు చేపట్టాలి. అనుమానాస్పద దాణా, మాంసం నమూనాలను ప్రయోగశాలలకు పంపించి ఫలితాలను వెల్లడించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**వినియోగదారులు జాగ్రత్త!**



మాంసాన్ని సురక్షితంగా నిల్వ చేసి పూర్తిగా ఉడికించి తినాలి . ముడి చికెన్‌ను ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలి. కోడి బరువు తక్కువగా ఉందని ప్రొటీన్లు తక్కువని, వైరస్ సోకిందని నిర్ధారించలేం. అలాగే యూరియా కలుపుతున్నారనే ఆరోపణలను పరీక్షలతోనే నిర్ధారించాలి.ప్రజారోగ్యమే ముఖ్యం.. చికెన్ నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి!

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి.





**ఖమ్మం, అక్టోబర్ 29,మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మం రూరల్ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంతోపాటు ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో దానవాయిగూడెం 59వ డివిజన్‌కు చెందిన ముమ్మడి రాజయ్య చారి కుమారుడి వివాహానికి మంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని ఎంబీ గార్డెన్స్‌లో ఏదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేటకు చెందిన తమ్మనబోయిన శ్రీను కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి కుంటు పడదు

## – వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి**

. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయం తో పనిచేస్తు ఉంటే గ్రామాలలో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు, మండల పరిధిలోని మొట్లగూడెం వెంకటేశ్వర కల్యాణ మండపం లో మాణిక్యారం క్లస్టర్ స్థాయి 10 గ్రామపంచాయితీ ల సర్పంచ్ లు స్థానిక అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి విషయాలపై సమీక్షించారు, శాఖల వారీగా తన నివేదికలు తెప్పిస్తూ మాట్లాడారు, స్థానిక ప్రజాప్రతినిధులు సైతం అధికారులతో గౌరవంగా మేలుగుతూ పనులు చేసుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కావాల్సిన అభివృద్ధి నిధులు ఎంతైనా సరే మంజూరు చేయించేదానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలిపారు, అధికారులు కూడా తమ శాఖ ల పరిధి లో విషయాలపై తనకు ఎప్పటిక్కప్పుడు ప్రతిపాదనలు పంపించాలని కోరారు, ఎవరు కూడా రాజకీయ దూరెద్దేశలు పెట్టుకోకుండా పనులు చేసుకోవాలని అన్నారు, సమీక్షా సమావేశం లో ఎంపీడీఓ బి.పద్మ, తహసీల్దార్ ఓ. వెంకటేశ్వర్లు, అధికారులు మండలపార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, పంచాయితీలా సర్పంచ్ లు సుజాత, పెంటయ్య మంగ, రంజిత్, హిరలాల్, టోనీ, హేమలత,,భద్రం, ఎల్లయ్య, తీమాజీ ఎంపీపీ మంజుల బానోతు , దేవులా నాయక, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, ధారావత్ భీముడు, అర్జున్ రావు,భావసింగ్ అడ్డగోడ, ఐలయ్య, అడపా పుల్లారావు, పెద్ద బోయిన ఉమశంకర్, రూపుల, ఉపేందర్,షఫీ మజ్జు, గాంధీ, పవన్,హనీఫ్,రాములు,నిర్మల, రాజు, సెట్ రాం, నవీన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# వింజం నాగేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు




**కామేపల్లి, అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి :** రోడ్డు ప్రమాదంలో గాయప డి మృతి చెందిన కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన వింజం నాగే శ్వరరావు మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, కొమ్మినేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు గురువారం పూలమాలవేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించి మనోధై ర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబటిపూడి వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు,కాంగ్రెస్ నాయకులు బానోత్ నరసింహ నాయక్, చామంతుల విశ్వనాథం, తోటకూరి భద్రయ్య, అంబడిపూడి శ్రీను, కొమ్మినేని శ్రీనివాసరావు, దుండిగల శబరినాథ్, జన్నారపు లింగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం పట్టణ ప్రజలకు యువతకు తెలియజేయునది ఏమనగా శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది.

భద్రాచలం అక్టోబర్ 29 మన మీ వార్త:



పోలీసు అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని భద్రాచలం సబ్ డివిజన్ పోలీసు వారి ఆధ్వర్యంలో రేపు అనగా తేదీ 30.10.2026 న ఉదయం 10 గంటలకు భద్రాచలం, చర్ల రోడ్డు లోని కేకే. ఫంక్షన్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది. కావున పట్టణం లోని యువకులు మరియు రక్తదాన ఔత్సాహికులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## పాఠశాల ఆవరణలో రెండు ఎండిన చెట్లు.. విద్యార్థుల భద్రతపై ఆందోళన




కరకగూడెం , అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి

కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక మోడల్ పాఠశాల ఆవరణలో రెండు భారీ చెట్లు పూర్తిగా ఎండిపోయి ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో పాటు గాలి దుమ్ములు వీస్తుండటంతో ఎండిన చెట్లు కూలి పాఠశాల భవనంపై లేదా విద్యార్థులపై పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న రెండు ఎండిన చెట్లను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అండర్ గ్రౌండ్స్ లీవ్ రికవరీ సర్కులర్ ను నిలుపుదల చేయాలి-సి ఐ టీ యు

కొత్తగూడెం అక్టోబర్29 మీ వార్త ఆర్ సి



సింగరేణిలో అండర్ గ్రౌండ్ కార్మికులను కంపెనీ అవసరాల రీత్యా డిప్యూటేషన్ పై సర్ఫేస్ లో కొంతకాలం మరియు అండర్ గ్రౌండ్ లో కొంతకాలం అవసరాల రీత్యా వాడుకుంటూ ఉన్న విషయం విధితమే. కానీ ఈ మధ్యకాలంలో కంపెనీ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇలా పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి 2014 నుండి ఇప్పటివరకు సర్ఫేస్ లో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న వారి జీతాల నుండి అండర్ గ్రౌండ్ అలవెన్సు పేమెంట్ చేసిన లీవ్లోకి గాని ప్లేడే , పిహెచ్ డి లకు గాని, మస్టర్లకు గాని, పేమెంట్ చేస్తూ వచ్చారు. అట్టి అండర్ గ్రౌండ్ అలవెన్స్ 2014 నుండి మొత్తం లెక్కించి రికవరీ చేయటానికి సింగరేణి యజమాన్యము సర్కులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. ఇది సరైనది కాదని కంపెనీ అవసరాలరీత్యా వాడుకొని 12 సంవత్సరాలకు సంబంధించిన అండర్ గ్రౌండ్ అలవెన్సును రికవరీ చేయటం నిలుపుదల చేయాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. సర్ఫేస్ లో అవసరం పడితే ఆరు నెలల తర్వాత కార్మికులను అండర్ గ్రౌండ్ నుంచి సర్ఫేస్ కి ఖాళీలను భర్తీ చేయాలి తప్ప సంవత్సరాలు సరిపడి డిప్యూషన్ పై వాడుకొని ఇలా రికవరీ చేయటం అన్యాయమని ఆయన అన్నారు. కంపెనీ ఆర్థిక పరిస్థితులను సరి చేయటానికి కంపెనీకి రావలసిన 56 వేల కోట్ల రూపాయలు వసూలు చేయడంలో చూపని శ్రద్ధ సింగరేణి కార్మికుల పై ఇలా రికవరీ చేసి ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు.

## ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్

కామేపల్లి, అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్ ఆడపిల్ల పెళ్లికి రూ.10వేలు గురువా రం ఆర్థిక సహాయంగా అం దజేశారు.అందుకు సంబం ధించిన వివరములు ఇలా ఉన్నాయి.మండల కేంద్ర మైన కామేపల్లి లోని శివాలయం వీధికి చెందిన బోనబోయిన రమేష్ –నాగ కుమార్తె సంగీత వివాహ శుభకార్య ఖర్చుల నిమిత్తం సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్ ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు అంద జేశారు.దీంతో వధువు సంగీత, ఆమె తల్లిదండ్రు లు, బంధుమిత్రులు,కాలనీ వాసులు, గ్రామస్తులు సర్పం చ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా చేసిన హామీ మేరకు పేదింటి ప్రతి ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ బుల్లి హరి నాయక్ పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఎన్నికల నాటి వాగ్దానం అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో .బిఆర్ఎస్ మండల సమ న్వయ కమిటీ సభ్యులు అంతోటి అచ్చయ్య,మండ ల నాయకులు అజ్మీర రాజు నాయక్, జల్లి రాములు, మేదర శ్రీనివాస్,వార్డు సభ్యులు అజ్మీర బుజ్జి శంకర్, మెట్టు రాము, మండల టిడిపి నాయకులు వెగ్గలం సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, అజ్మీరా బాండో, గంట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులు గడువు కంటే ముందే పూర్తి చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

- నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల పనులు ప్రారంభం.

- గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం ఆలయం, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం.

భద్రాచలం అక్టోబర్ 29 మన మీ వార్త:





భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతం చేసిందని అన్నారు.అగురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి ఆలయం చుట్టూ జరుగుతున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆర్ అండ్ బి, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. అధికారానికి యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి పనులపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ప్రధాన ఆలయాలను అనుసంధానిస్తూ ప్రత్యేక ఆలయ పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంతో పాటు మార్గంలోని ఇతర ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భద్రాచలం ఆలయ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని, ఇదే వేగంతో పనులు కొనసాగితే నిర్దేశిత గడువు కంటే సుమారు పది రోజుల ముందుగానే పూర్తి చేయగలమనే విశ్వాసం ఉందని తెలిపారు. ఇప్పటికే కొన్ని స్లాబుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రాతి కట్టడాలకు సంబంధించిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి వెల్లడించారు. నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల పనులను ప్రారంభించి, వాటిని క్షేత్రస్థాయిలో ప్రతిష్ఠించే ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు. మిగిలిన కాంక్రీట్ పనులతో పాటు మాడవీధులకు సంబంధించిన పనులను కూడా సమాంతరంగా కొనసాగిస్తామని చెప్పారు.

ఆలయం ఒకవైపు, నివాస ప్రాంతాలు మరోవైపు ఉండటంతో కొండపై రాతిని తొలగించే పనులను అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సి వస్తోందని మంత్రి వివరించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు 24 గంటల పాటు కష్టపడి పనిచేస్తూ ప్రాజెక్టు పురోగతికి కృషి చేస్తున్నారని అభినందించారు. గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. భద్రాచలం పట్టణంలో స్థానిక పర్ణాల కారణంగా వరదనీరు నిలిచిపోకుండా, సులభంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే పలుమార్లు ముఖ్యమంత్రి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇందుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని, ఆ పనులను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భద్రాచలం ఆలయంతో పాటు పట్టణాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి, గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్య అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.

- అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా సమన్వయంతో అధికారులు ముందుకు సాగాలి.

- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం, అక్టోబర్ - 29,మీ వార్త ప్రతినిధి.



నియోజకవర్గం లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పెండింగ్ లేకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీ మద్దుపల్లి లో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవనం, అకాడమిక్ బ్లాక్ నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత సమయానికి, క్వాలిటీ తో వేగంగా నిర్మాణాలు జరగాలని, కార్మికులను పెంచి అనుసంధానంగా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్య, వైద్యం అభివృద్ధికి కీలకమైన కళాశాల భవనాల నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకుండా, ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.పనుల సందర్భంగా అవసరమైన నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని, ప్రతి దశను ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనతరం వెంకటగిరి లో అసంపూర్తిగా ఉన్న జి ప్లస్ 2 భవనాలను కలెక్టర్ పరిశీలించారు. వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దారు వినయేంద్రరెడ్డి, వైద్యశాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మండల అభివృద్ధి ప్రధాన ఎజెండా

# వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

- దేవస్థానం ఆర్చి నిర్మాణానికి భూమి పూజ

కారేపల్లి, అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి





మంత్రులు, ముఖ్యమంత్రితో తనకున్న సాన్నిహిత్యాన్ని వినియోగించుకుని సింగరేణి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన ఎజెండా అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని చిన్న మడంపల్లి గ్రామపంచాయతీ కొత్తూరు తండాలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆర్చి (తోరణం) నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా ఆలయంలోని సీతారామచంద్ర స్వామిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.అనంతరం ఆర్చి నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయ శాఖ ద్వారా సర్వశ్రేయో నిధుల కింద రూ. 25 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. సింగరేణి మండలంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఎలినినో ప్రభావంతో రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సూచిస్తున్న నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ప్రతిపక్షాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజలను రెచ్చగొట్టే ధోరణి అవలంబించడం బాధాకరమని వ్యాఖ్యానించారు.ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని, రైతాంగానికి అండగా నిలుస్తూ అందరూ కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.సమావేశంలో ఎంపీడీఓ బి.పద్మ, తహసీల్దార్ ఓరుగంటి. వెంకటేశ్వర్లు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,మండలపార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య,పంచాయితీలా సర్పంచ్ లు సుజాత,పెంటయ్య మంగ, రంజిత్,హిరలాల్,టోనీ, హేమలత, భద్రం, నాయకులు బానోతు,దేవులా నాయక్, ధారావత్ భీముడు, అర్జున్ రావు, భావసింగ్, పుల్లారావు, పెద్దబోయిన ఉమశంకర్, రూపుల, ఉపేందర్, గాంధీ, హనీఫ్, షఫీ, ముజ్జు, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి.





**- ఖమ్మం రూరల్ మండలం చింతపల్లిలో రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం, అక్టోబర్- 29, మీ వార్త ప్రతినిధి.**

ఎల్నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు తగ్గడం, వచ్చే ఏడాది ఆగస్టు వరకు వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కూరగాయలు, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని తేమతో పండే పంటలను ఎంచుకోవాలని అన్నారు. పశువుల దాణా సమస్య తలెత్తకుండా ఉచిత పశుగ్రాస విత్తనాల కిట్లను అందిస్తున్నామని అన్నారు. వర్షభావం దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు రూ. 308 ల కూలీతో ఎక్కువ పనిదినాలు కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను, రైతులను వేధిస్తున్న కోతుల బెడదపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తగిన నివారణ చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. ప్రాంతీయంగా వలస వస్తున్న నైజీరియా కొంగలు సంరక్షణ కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికీ మొదటి, రెండో విడతలు మంజూరయ్యాయని, మూడో, నాలుగో, ఐదో విడతలు మంజూరు అవుతాయని, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎంబిసి ఎన్నికల దృష్ట్యా, అక్టోబర్ 31, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఫారమ్-18 ద్వారా వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలనితెలిపారు. ఓటరుగా నమోదు కు నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని తెలిపారు. ఓటరు లిస్టులో నమోదు చేసుకున్న, గ్రాడ్యుయేట్ ఎన్నికలకు దరఖాస్తు తప్పనిసరి అని తెలిపారు. సంబంధిత తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని, ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో రైతులడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన, ఇరిగేషన్ శాఖల అధికారులు రైతులకు ఎల్నినో ప్రభావం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, ఇరిగేషన్ డిఈ రాజేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, ఎంపీడీవో రవికుమార్, వ్యవసాయ అధికారి సురేష్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ జాబితాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథకంలో నమోదు చేయాలి.





**- ఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు**

**-రోడ్ సేఫ్టీ కమిటి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం, అక్టోబర్- 29,మీ వార్త ప్రతినిధి.**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సత్వర వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం క్రింద జిల్లాలోని ఆరోగ్యశ్రీ జాబితాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు తప్పని సరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులనుఆదేశించారు.కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎం రాహత్ పథకం నోడల్ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం లక్ష్యాలు, అమలు విధానం, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన 60 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథకంలో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాల వివరాలను ఆసుపత్రులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.వచ్చే శనివారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సీహెచ్‌సీలు అవసరమైన పత్రాలతో ఖమ్మం కలెక్టరేట్‌కు హాజరై పీఎం రాహత్ పథకంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు కలెక్టరేట్‌లో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆదివారం అవసరమైన పరీక్షలు నిర్వహించి, వచ్చే సోమవారం నాటికి ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు సమాచారం అందించి, పీఎం రాహత్ పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 112 అత్యవసర సేవలకు ఫోన్ చేయాలనే ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. పీఎం రాహత్ పథకం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రమాద ప్రాంతాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని ఆసుపత్రి వివరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని 108 అంబులెన్సులకు ట్రాకింగ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అంబులెన్సుల కదలికలు, బాధితులను ఆసుపత్రులకు తరలించే విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని తగిన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి బాధితులను త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ పథకం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాద బాధితులకు డబ్బు లేక చికిత్స ఆలస్యం కాకుండా, 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడటమేనని, ఈ లక్ష్యం నెరవేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం,దేవరపల్లి జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలుఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారిపై అధిక వేగం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రహదారిపై ప్రమాదాల సంఖ్య అధికంగా ఉండటానికి గల కారణాలను సమగ్రంగా విశ్లేషించి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించాలని సూచించారు.అధిక వేగాన్ని నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ప్రమాదాల నివారణకు అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పీఎం రాహత్ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఏసిపి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఖ

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి





**దమ్మపేట అక్టోబర్ 29 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. దమ్మపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 30, శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న రక్తదాన కార్యక్రమం గురించి మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సామాజిక బాధ్యతగా నిర్వహించే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని, రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని వారు సూచించారు. కావున దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరానికి హాజరై, స్వచ్ఛందంగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కక్కిరాల రమేష్, వనమాల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## దమ్మపేట గురుకుల కళాశాలకు 7 కంప్యూటర్లను అందజేసిన ఎమ్మెల్యే జారె






**దమ్మపేట అక్టోబర్ 29 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

దమ్మపేట గిరిజన గురుకుల కళాశాల విద్యార్థుల ఆన్‌లైన్ శిక్షణ సౌకర్యాల కోసం ఇన్ఫోసిస్ కంపెనీ తరఫున ఉచితంగా 7 కంప్యూటర్లను అందించారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తోడ్పాటుతో ఈ కంప్యూటర్లను కళాశాలకు అందజేశారు. విద్యార్థులు ఈ కంప్యూటర్లను వినియోగించుకుని ఆన్‌లైన్ శిక్షణ తరగతుల ద్వారా జేఈఈలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతారామ్ , తహసీల్దార్ మద్దినేని మురళి , మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని ప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిఅశ్వారావుపేటలో విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ఏర్పాటుకు అడుగులు



**అశ్వరావుపేట అక్టోబర్ 29 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిలిఅశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం నూతన మున్సిపాలిటీ పరిధిలో సరికొత్త విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ టీజీఎన్‌పీడీసీఎల్ వరంగల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి కార్యాలయ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించారు. అశ్వారావుపేట ప్రాంతంలో విద్యుత్ శాఖ పరిపాలనా కార్యకలాపాలకు అవసరమైన కార్యాలయ వసతుల కల్పనలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ , మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ , విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్ , జూపల్లి ప్రమోద్ , మిండా హరి , వేల్పుల సత్యనారాయణ , దండాబత్తుల రమేష్ , ఆకుల శ్రీను , విద్యుత్ శాఖ అధికారులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నవంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలి.

**- వెలుగుమట్ల కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి.**





**ఖమ్మం, అక్టోబర్ 29,మీ వార్త ప్రతినిధి.**

వెలుగుమట్ల కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీలో చేపడుతున్న అన్ని మౌళిక వసతుల పనులను నవంబర్ నెలాఖరు లోగా యుద్ధప్రతిపాదన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వెలుగుమట్ల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల కాలనీలో నిర్మాణాలు మౌళిక వసతులతో సహా పూర్తి కావాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణ స్థితిగతులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్తికావాల్సిన పనులు, పనుల పురోగతి వివరాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రతి రోజూ పనులను, ఇళ్ల నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాల్లో ఎటువంటి సమస్య వచ్చిన అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు బస్తీ దవాఖానా, పాఠశాలల నిర్మాణాలు, రహదారులు, డ్రైనేజీలు తదితర మౌళిక వసతుల పనులను పూర్తి చేయాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చల్ల రామారావు దశదిన కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు

**కామేపల్లి, అక్టోబర్ 29 మీ వార్త ప్రతినిధి :**

వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బస్వా పురం గ్రామం లో గురువా రం జరిగిన చల్ల రామారావు దశదిన కార్యక్రమంలో పా ల్గొని ఆయన





చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.రామారావు మృతి పట్ల తీవ్ర సంతాపా న్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రాయల నరేష్,చల్లా రవి,రాయల వీరన్న,రాయల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేపడుతున్న రిసోనెన్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలో అసలు ఎలాంటి అనుమతులు లేకుండా 2027-28 విద్యా సంవత్సరానికై జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్నటువంటి రిసోనెన్స్ యాజమాన్యం కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల డిమాండ్ చేశారు. శు క్రవారం ఈ మేరకు టిఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జ్వాల మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ విద్యా సంవత్సరం పూర్తికాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాల అడ్మిషన్స్ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు అదే విధంగా ప్రైవేటు కళాశాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అసలు విద్యాశాఖ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత విచ్చల విడిగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఆ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నుంచి గుర్తింపు వచ్చిన తర్వాతనే అడ్మిషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అవసరమైతే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు వెళ్లి ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.




## 31న జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

**నిజామాబాద్ :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 31న (శనివారం) ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో విచ్చేయాలని కోరారు.

## ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**38,40వ డివిజన్లలో భూమిపూజ చేసిన నగర మేయర్ కూరగాయల ఉమారాణి**

**నిజామాబాద్ :** నగర అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం 38వ డివిజన్‌లో సీసీ డ్రైయిన్, కల్వర్టు నిర్మాణ పనులకు, 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ యాదవ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు శివచరణ్, భక్తవత్సలం, వాహిద్, స్థానిక ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి --

**. వ్యవసాయ అధికారి సిద్ధి రమేశ్వర్.**

**రెంజల్ :** రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భూమారెడ్డి, గ్రామస్తులు కార్తీక్ యాదవ్, ఫెరోజ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పోక్సో చట్టంపై అవగాహన అవసరం.

**ఖమ్మం, అక్టోబర్ 29,మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మంలో జీహెచ్ఎస్ శాంతినగర్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం విద్యార్థులకు విద్యతో పాటు తమ హక్కులు, వ్యక్తిగత భద్రత, చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాంతినగర్ ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపా బాలానందం అన్నారు. పాఠశాలలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా 3వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎ. ప్రవీణ్ ముఖ్య అతిథిగా, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షాదిక్ పాషా విశిష్ట అతిథిగా,ముఖ్య అతిథి న్యాయమూర్తి ఎ. ప్రవీణ్ మాట్లాడుతూ, బాలలపై లైంగిక నేరాలను నిరోధించడంలో పోక్సో చట్టం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి విద్యార్థి తన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పిల్లల రక్షణకు చట్టపరమైన భరోసా ఉందనే విషయాన్ని తెలుసుకోవాలని, ఏదైనా అనుచిత ప్రవర్తన ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని వివరించారు. బాలల హక్కులను గౌరవించడం, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.





వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షాదిక్ పాషా మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులే కాకుండా తెలిసిన వ్యక్తుల ప్రవర్తనలోనూ అనుచితమైన అంశాలను గుర్తించే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా భయపెట్టినా, బెదిరించినా లేదా అసౌకర్యం కలిగించేలా ప్రవర్తించినా మౌనంగా ఉండకుండా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని చెప్పారు. పిల్లలు ధైర్యంగా తమ సమస్యలను వెల్లడించే వాతావరణాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కల్పించాలని, బాలల రక్షణ విషయంలో పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు. అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపా బాలానందం మాట్లాడుతూ, పాఠశాల అనేది కేవలం పాఠాలు నేర్పించే కేంద్రం మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థి భద్రంగా, గౌరవంగా, నిర్భయంగా ఎదిగే వేదిక కావాలని అన్నారు. పిల్లలకు భద్రత కల్పించడం అంటే వారి శరీరాన్ని మాత్రమే రక్షించడం కాదు; వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, భవిష్యత్తును కాపాడటం కూడా అని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోక్సో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు, తమ హక్కులను తెలుసుకోవడం, అనుచిత ప్రవర్తనను గుర్తించడం, అవసరమైనప్పుడు ధైర్యంగా సహాయం కోరడం వంటి అంశాలపై చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు.

## – జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా.

**ఖమ్మం, అక్టోబర్- 29,మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మంలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. సిటీ లైబ్రరీ లోని ఛాంబర్ లో చైర్మన్ గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించి, బడ్జెట్ పై చర్చించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకుల సౌకర్యాలు మరియు ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని సొంత భవనాలు కలిగిన గ్రంథాలయాల మరమ్మతులు, కలరింగ్, శానిటేషన్, నూతన భవనాలు, టాయిలెట్లు, మంచినీటి వసతి వంటి పనులకు, రీడింగ్ రూమ్‌ల నిర్వహణకు నిధులు కేటాయించామన్నారు.పాఠకులు, నిరుద్యోగ అభ్యర్థుల సౌలభ్యం కోసం కాంపిటీటివ్ రీడింగ్ మెటీరియల్స్, నూతన వార్తాపత్రికలు, మేగజైన్లు, బుక్ బైండింగ్ కొనుగోళ్లకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. గ్రంథాలయాల డిజిటలైజేషన్, ఇంటర్నెట్ సేవలు, కలర్ ప్రింటర్లు, అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విజువల్లి ఛాలెంజ్డ్ విభాగం ఏర్పాటుకు సాఫ్ట్‌వేర్, పరికరాల కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
గ్రంథాలయ ఉద్యోగులకు ప్రయాణ భత్యాలు, లోన్స్, అడ్వాన్సులు, సీపీఎస్ పెన్షన్ స్కీమ్ సర్దుబాట్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులకు నిబంధనల ప్రకారం ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ ల నుండి సెస్ బకాయిలు చెల్లించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి, చదువుకునే యువతకు, పాఠకులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, గ్రంథాలయ కార్యదర్శి పి. పద్మజ, జిల్లా వయోజన విద్య అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మేధావులు ఎన్నుకొనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు వేగవంతం చేయాలి.

**– ఉద్యోగ సంఘాలు నేతలను,ప్రయివేట్ విద్యాసంస్థల అధినేతలను, న్యాయవాదులను, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ నాయకులతో భేటీ.**

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.**

**ఖమ్మం, అక్టోబర్ 29,మీ వార్త ప్రతినిధి.**

మేధావులు ఎన్నుకొనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు సౌజన్యంతో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రయివేట్ విద్యాసంస్థల అధినేతలు,న్యాయవాదులు, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ నాయకులతో ఓటు నమోదు వేగవంతం చేయటంలో మీ అందరి పాత్ర ముఖ్యమని,అందరు సహకరించాలని నిర్వహించిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు. అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు,మత ఛాందస భావాలను తరిమి కొట్టేందుకు,భవిష్యత్ తరాలకు బాసటగా నిలిచేందుకు ప్రయివేట్ విద్యాసంస్థల అధినేతలు,ఉద్యోగ సంఘాల నేతలు,న్యాయవాదులు, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ నాయకులు,మేధావులు పట్టభద్రులలో చైతన్యం నింపి ఓటు నమోదు వేగవంతం చేయటంలో సహకరించాలని ప్రయివేట్ ఫంక్షన్ లో నిర్వహించిన వేదిక ద్వారా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అదే విధంగా జిల్లాలో పెద్ద ఎత్తున మన జిల్లా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి లతో మేధావులతో ఒక సభ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఉద్యోగ సంఘాల నాయకులు విజయ్,నరేంద్ర స్వరూప్,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఎర్రవల్లిలో 45 ఎకరాలు

**మెదక్ :** కేసీఆర్ ఫాంహౌస్ పరిసర ప్రాంతాల చుట్టూ మరోసారి రాజకీయ రగడ మొదలైంది. సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ శివార్లలోని సర్వే నంబర్ 325 చుట్టూ ఇప్పుడు చర్చ నడుస్తోంది. రికార్డుల్లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. సర్వేలో 343 ఎకరాలు మాత్రమే బయటపడింది. దీంతో 45 ఎకరాలు మిస్ అయినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పుడీ అంశం రాజకీయాల్లో కీలకంగా మారింది. ఈ భూమి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఆనుకుని ఉంది. దీంతో దీనిపై ఉత్కంఠ నెలకొంది.కేసీఆర్ ఫాంహౌస్ లో ఆక్రమిత భూమి ఉందంటూ సెప్టెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. అంతేకాక, ఈ అంశంపై రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దీంతో అధికారులు సర్వే చేశారు. మొదటి దశ సర్వేలో రైతుల కబ్జాలోని భూములు, హద్దులు గుర్తించిన తర్వాత రీసర్వే చేపట్టారు. అధికారులు ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో స్థానికుల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ చర్చ మొదలైంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములు ఈ సర్వే నంబర్‌కు ఆనుకుని ఉన్నాయని అధికారులు సీఎంకు నివేదించారు. దీంతో వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు వెళ్లాయి. అయితే ఇప్పటివరకు ఫామ్‌హౌస్‌లోకి అధికారులు వెళ్లలేదు. నోటీసులు కూడా అందించలేదు.బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములను ఆక్రమించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. వాటిని స్వాధీనం చేసుకుని అర్హులైన రైతులకు, దళిత కుటుంబాలకు పంపిణీ చేస్తామని, అలాగే తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ వర్గాలు విమర్శిస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ జరిగిన అభివృద్ధి, నీటి వనరులు, సరిహద్దు మార్పులపై ప్రశ్నలు లేవనెత్తడం ద్వారా ప్రతిపక్షాన్ని ఒత్తిడికి గురిచేస్తున్నారని వారి వాదన.

# పెళ్లి వేడుకలో పాత మిత్రుల కలయిక.

- మంత్రి పొంగులేటికి మధురానుభూతి.
- మూడు దశాబ్దాల తర్వాత ఆత్మీయ భేటీ.
- కళాశాల నాటి స్నేహితులతో ఆనందంగా ముచ్చటించిన మంత్రి పొంగులేటి.

ఖమ్మం, అక్టోబర్ 29,మీ వార్త ప్రతినిధి.

కొత్తగూడెం కాలం మారినా బాధ్యతలు పెరిగినా పదవుల్లో ఉన్నత స్థాయికి చేరినా కళాశాల నాటి స్నేహబంధం మాత్రం చెక్కుచెదరలేదు. దశాబ్దాల తర్వాత ఒకే చోట కలుసుకున్న పాత మిత్రులు ఆత్మీయ పలకరింపులు, మధుర జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన కళాశాల నాటి స్నేహితులతో కలుసుకున్న సందర్భం గురువారం కొత్తగూడెంలో ఆసక్తికరంగా నిలిచింది.కొత్తగూడెం బూడిదగడ్డ ప్రాంతానికి చెందిన న్యాయవాది, తన మిత్రుడు జంగాల పద్మనాభరావు కుమార్తె వివాహం గురువారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఈ వేడుకకు మంత్రి పొంగులేటి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే ఈ వివాహ వేడుక ఆయనకు మరో మధురానుభూతిని మిగిల్చింది. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు సీఆర్ రెడ్డి లా కళాశాలలో తనతో కలిసి న్యాయవిద్య అభ్యసించిన మిత్రులు పదిమందికిపైగా అదే వేడుకకు హాజరయ్యారు.హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, హుజూర్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వెంకట్ గుప్తా, రవీందర్‌రెడ్డి, కరుణాకర్, రాజారెడ్డి, సునీల్, గోపాలకృష్ణ తదితర మిత్రులతో మంత్రి ఆత్మీయంగా గడిపారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కొద్దిసేపు కూర్చొని కళాశాల రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి అనుభవాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకోవడంతో అక్కడ సందడి నెలకొంది.సంతోషం వ్యక్తం చేసిన మిత్రులు తమతో కలిసి చదువుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర



మంత్రిగా ఎదగడం ఆనందంగా ఉందని మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. అప్పట్లో ఆయన తమతో కలిసి కొంతకాలం న్యాయవిద్య అభ్యసించారని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత కొన్ని శుభకార్యాల్లో కొందరం కలుసుకున్నప్పటికీ ఇలా మిత్రులంతా ఒకచోట చేరడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. ఏళ్లు గడిచినా స్నేహంలోని ఆత్మీయత ఏమాత్రం తగ్గలేదని ఈ కలయిక మరోసారి చాటిచెప్పింది.

# నగర అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి.
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుపై అధికారులతో సమీక్షించిన మంత్రి.

ఖమ్మం, అక్టోబర్ -29,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో పట్టణ ప్రణాళిక, భవన నిర్మాణ అనుమతులు, మౌళిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై గురువారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగర పరిధిలో లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన వారికి లేఅవుట్ అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని, అనుమతుల కోసం వచ్చే దరఖాస్తుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత శాఖల అధికారులతో లేఅవుట్ అనుమతులపై సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో నీటిపారుదల శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని, చెరువులు, నీటి వనరుల పరిధిలోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి అనుమతులు మంజూరు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

భవన నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ నగరంలో భవన నిర్మాణ అనుమతులను నిబంధనల ప్రకారం మాత్రమే మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. మంజూరైన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు జరిగేలా టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలకు నిబంధనల మేరకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు



వీలైనంత త్వరగా జారీ చేయాలని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించి, నగరంలో క్రమబద్ధమైన పట్టణ ప్రణాళిక అమలయ్యేలాచూడాలన్నారు.యూఐడీఎఫ్ నిధులతో మంజూరైన పనుల్లో ఇప్పటివరకు ప్రారంభం కాని 30 పనులను వెంటనే ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. నగరంలో కొనసాగుతున్న భూగర్భ మురుగునీటి పారుదల పనులను ఫిబ్రవరి 2027 నాటికి వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.నగరంలో నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రం ఎస్టీపీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని నగరంలోని రహదారుల మధ్య డివైడర్లలో ఉన్న మొక్కలకు నీరు అందించేందుకు వినియోగించాలని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పన్నుల వసూళ్లలో వంద శాతం లక్ష్యం సాధించాలి నగరంలో ఆస్తిపన్నుతో పాటు నీటి సరఫరా, ఇతర మున్సిపల్ పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పన్నుల వసూళ్లలో వెనుక బడిన ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.నగర పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన యంత్రాలు, పరికరాల సంఖ్యను పెంచాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నగరంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.



ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు ఖమ్మం నగర పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ భూములను గుర్తించి, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్ అండ్ బీ అతిథి గృహం, బడ్జెట్ హోటల్, ఇంటిగ్రేటెడ్ డివిజన్ కార్యాలయ నిర్మాణాలకు అవసరమైన స్థలాలను సకాలంలో గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని తహసీల్దార్లకు సూచించారు. నగరంలో ఎక్కడా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు ఉండకూడదని, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. టేకులపల్లి బ్రిడ్జి వద్ద ప్రజల భద్రతకు అవసరమైన రక్షణ ఏర్పాట్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఖిల్లా రోప్‌వేకు అప్రోచ్ రోడ్డు బీసీ హాస్టళ్ల పనులు పూర్తి చేయాలి ఖమ్మం ఖిల్లా రోప్‌వేకు చేరుకునేందుకు వీలుగా మెరుగైన అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నగరంలో నిర్మాణంలో ఉన్న మూడు బీసీ హాస్టళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ పాన్‌లో కేసీఆర్

**హైదరాబాద్ :** ఎగిసిపడే ప్రతి అలకూ తిరిగి పైకి లేచే నైజం ఉంటుంది... అనుభవించిన ఓటమి కంటే.. గుండెల్లో రగిలే ఆత్మగౌరవమే నాయకుడిని మళ్లీ ప్రజాక్షేత్రంలోకి నడిపిస్తుంది.. అలాంటి ఒక ఉద్వేగభరితమైన పోరాటానికి.. తన రాజకీయ జీవితంలో ఎన్నో తుఫాన్లను తట్టుకుని నిలబడిన గులాబీ దళపతి కేసీఆర్ మళ్లీ సిద్ధమవుతున్నారు. 2004లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన నాటి చారిత్రాత్మక వ్యూహాన్ని తిరిగి 2029లో పునరావృతం చేస్తూ... ఒకవైపు గజ్వేల్ గడ్డపై ఎమ్మెల్యేగా.. మరోవైపు ఉత్తర తెలంగాణ ఉద్యమ నేలపై ఎంపీగా సమరశంఖం పూరించడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారనే వార్త ఇప్పుడు ప్రతి గులాబీ కార్యకర్త గుండెల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ ఒక కొత్త మలుపు కోసం ఎదురుచూస్తూనే ఉంటాయి. విజయాలు.. అపజయాలు రాజకీయాల్లో సహజమే అయినా... మళ్లీ పుంజుకోవడం.. మళ్లీ ప్రజాక్షేత్రంలో తిరుగులేని శక్తులుగా నిలబడటమే అసలైన నాయకత్వానికి గురుతు. గులాబీ దళపతి కేసీఆర్ మళ్లీ తన మార్క్ రాజకీయ వ్యూహానికి పదును పెడుతున్నారనే వార్తలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. 2029 రాబోయే సార్వత్రిక, అసెంబ్లీ



ఎన్నికల్లో కేసీఆర్ ఒక సరికొత్త, అసాధారణమైన వ్యూహంతో ముందుకు రాబోతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవైపు గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తూనే మరోవైపు ఉత్తర తెలంగాణలోని ఒక కీలక పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా బరిలోకి దిగేందుకు గులాబీ అధినేత సిద్ధమవుతున్నారట..2004 నాటి సెంటిమెంట్... పూర్వ వైభవం దిశగా గులాబీ జెండా ఇది కేవలం ఒక ఎన్నికల వ్యూహం మాత్రమే కాదు... తెలంగాణ గుండెచప్పుడును మళ్లీ మోటే ఒక ఉద్వేగభరితమైన ప్రయత్నం.. 2004 ఎన్నికల్లో కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా.. సిద్దిపేట ఎమ్మెల్యేగా పోటీ చేసి సాధించిన అద్భుత విజయం.. ఆ తర్వాతి కాలంలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన తీరు ఎవరూ మరచిపోలేరు. సరిగ్గా పాతికేళ్ల తర్వాత అదే 2004 నాటి సెంటిమెంట్‌ను.. అదే వ్యూహాన్ని 2029లో పునరావృతం చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఉత్తర తెలంగాణ ఎప్పుడూ గులాబీ దళానికి బలమైన కోట. ఉద్యమ కాలం నుంచి పార్టీకి అండగా నిలిచిన ఆ గడ్డపై కేసీఆర్ స్వయంగా ఎంపీగా పోటీ చేస్తే... ఆ ప్రాంతమంతటా ఒక కొత్త చైతన్యం వెల్లువిరుస్తుందని.. కేడర్‌లో నూరిపోసినట్లు నవనాడుల్లో ఉత్సాహం నిండుతుందని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. కేసీఆర్ పోటీ చేయడం ద్వారా ఉత్తర తెలంగాణలోని మెజారిటీ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను క్లీన్ స్వీప్ చేయవచ్చని పార్టీ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో తిరుగులేని అధికారం ఈ మాస్టర్ ప్లాన్ వెనుక కేవలం రాష్ట్రంలో అధికారంలోకి రావడం మాత్రమే కాదు.. కేంద్ర రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించాలనే భారీ లక్ష్యం ఉంది. గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడం ఎంత ముఖ్యమో... ఎంపీగా గెలిచి ఢిల్లీ పీఠం వద్ద తెలంగాణ గళాన్ని బలంగా వినిపించడం కూడా అంతే ముఖ్యమని కేసీఆర్ భావిస్తున్నారు.

## అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేపడుతున్న రిసోనెన్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలో అసలు ఎలాంటి అనుమతులు లేకుండా 2027-28 విద్యా సంవత్సరానికై జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్నటువంటి రిసోనెన్స్ యాజమాన్యం కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు టిఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జ్వాల మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ విద్యా సంవత్సరం పూర్తికాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాల అడ్మిషన్స్ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు అదే విధంగా ప్రైవేటు కళాశాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అసలు విద్యాశాఖ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత విచ్చల విడిగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఆ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నుంచి గుర్తింపు వచ్చిన తర్వాతనే అడ్మిషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అవసరమైతే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు వెళ్లి ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## 31న జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

**నిజామాబాద్ :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 31న (శనివారం) ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో విచ్చేయాలని కోరారు.

## ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**38,40వ డివిజన్లలో భూమిపూజ చేసిన నగర మేయర్ కూరగాయల ఉమారాణి**



**నిజామాబాద్ :** నగర అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం 38వ డివిజన్‌లో సీసీ డ్రెయిన్, కల్వర్టు నిర్మాణ పనులకు, 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ యాదవ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు శివచరణ్, భక్తవత్సలం, వాహిద్, స్థానిక ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి --

**. వ్యవసాయ అధికారి సిద్ధి రమేశ్వర్.**

**రెంజల్ :** రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భూమారెడ్డి, గ్రామస్తులు కార్తీక్ యాదవ్, ఫెరోజ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజినెస్

### వడ్డీరేట్లను యథాతథంగా ఉంచిన అమెరికా కేంద్ర బ్యాంక్..!




అగ్రరాజ్యం అమెరికాలో ద్రవ్యోల్బణం ఆందోళనకరస్థాయిలో కొనసాగుతున్నప్పటికీ.. ఆ దేశ కేంద్ర బ్యాంక్ అయిన ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. అమెరికా మధ్యంతర ఎన్నికల ముందు ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రోజులపాటు జరిగిన పాలసీ సమావేశం అనంతరం.. వడ్డీ రేట్లను 3.75% నుంచి 4.00% శ్రేణిలోనే కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానాలపై స్పష్టత కోసం ఇంకొంత సమాచారాన్ని విశ్లేషించాల్సి ఉందని, అందుకే ఈసారి పెంపునకు విరామం ఇస్తున్నామని తెలిపింది. ద్రవ్యోల్బణం ఇంకా అధిక స్థాయిలోనే ఉందని ఫెడ్ తన ప్రకటనలో పేర్కొన్నది. వడ్డీ రేట్ల పెంపును నిలిపివేయడంవల్ల మరిన్ని వివరాలను సేకరించి విశ్లేషించేందుకు అవకాశం లభిస్తుందని తెలిపింది. ద్రవ్యోల్బణాన్ని తిరిగి రెండు శాతం లక్ష్యానికి సకాలంలో చేర్చేందుకు ఎలాంటి విధానాలు అవసరమో నిర్ధారించడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని పేర్కొన్నది. అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు వడ్డీరేట్లను పెంచడం లేదా తగ్గించడం వంటి నిర్ణయాలను ఫెడ్ తీసుకుంటుంది. వడ్డీరేట్ల పెంపు ద్వారా రుణాలను, ఖర్చులను తగ్గించి ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేస్తుంది. గత నెలలోనే ఫెడ్ చైర్మన్ కెవిన్ వార్ష్ నేతృత్వంలోని కమిటీ.. మూడేళ్లలో తొలిసారిగా వడ్డీ రేట్లను పెంచింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రేట్లను తగ్గించాలని డిమాండ్ చేసినప్పటికీ ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేసే లక్ష్యంతో ఫెడ్ ఈ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ నెలలో అమెరికాలో వినియోగదారుల ధరలు గత ఏడాదితో పోలిస్తే 3.7% పెరిగాయి. ఇరాన్ యుద్ధానికి ముందు ఫిబ్రవరిలో ఇది కేవలం 2.4% గానే ఉంది. యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ ఇది ప్రపంచ ఈక్విటీ మార్కెట్లకు సానుకూల సంకేతం కాదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కర్మ క్యాపిటల్ పోర్ట్‌ఫోలియో మేనేజర్ థామస్ ప్రిజు మాట్లాడుతూ.. ఫెడ్ రేట్లను మార్చకపోవడం సానుకూలంగా కనిపించినా, ఇది తాత్కాలిక విరామం మాత్రమే కావచ్చునని అభిప్రాయపడ్డారు. ఫెడ్ పాలసీ కమిటీలో జరిగిన ఓటింగ్‌లో 10-2 తేడాతో ఈ నిర్ణయం తీసుకున్నారని, ఇద్దరు సభ్యులు 25 బేసిస్ పాయింట్ల పెంపునకు మొగ్గు చూపారని తెలిపారు. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కమిటీలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఇది స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. భారత ఈక్విటీ మార్కెట్లపై దీని ప్రభావం గణనీయంగా ఉండవచ్చని ఆయన అంచనా వేశారు. భవిష్యత్తులో అమెరికా వడ్డీ రేట్లను పెంచితే యూఎస్ బాండ్ ఈల్డ్స్, డాలర్ విలువ మరింత పెరుగుతాయని థామస్ ప్రిజు తెలిపారు. దీనివల్ల భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లలోకి వచ్చే విదేశీ పెట్టుబడుల ప్రవాహంపై ఒత్తిడి పెరుగుతుందని, ఫలితంగా నిఫ్టీలో ఒడిదొడుకులు తీవ్రమవుతాయని అన్నారు. ముఖ్యంగా అధిక వ్యాల్యుయేషన్ ఉన్న స్టాక్స్, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులపై ఎక్కువగా ఆధారపడిన రంగాల షేర్లు ప్రపంచ ద్రవ్యలభ్యత పరిస్థితుల్లో మార్పులకు సున్నితంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని థామస్ ప్రిజు హెచ్చరించారు.

# పరీక్ష సమయంలో సైబర్ దాడికి
# పాల్పడిన చైనా ఏఐ మోడల్!

ఏఐ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రపంచ దేశాలను కలవరపెట్టే ఒక సంచలన వార్త వెలుగులోకి వచ్చింది. ప్రముఖ చైనా ఏఐ సంస్థకు చెందిన ఫ్లాగ్‌షిప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్.. నియంత్రిత పరీక్షా సిమ్యులేషన్లలో అత్యంత సంక్లిష్టమైన సైబర్ దాడిని విజయవంతంగా నిర్వహించినట్లు పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా ఈ ప్రయోగాల సమయంలో ఆ మోడల్ పదేపదే భద్రతా నిబంధనలను, ఆదేశాలను బేఖాతరు చేసినట్లు తేలింది. ఇది భవిష్యత్తులో డిజిటల్ భద్రతకు పెనుముప్పుగా పరిణమించే అవకాశం ఉందన్న ఆందోళనలను వ్యక్తం చేస్తోంది.




**నియంత్రిత పరీక్షల్లో ఏం జరిగింది?**


టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు జరుగుతున్నప్పటికీ వాటివల్ల కలిగే దుష్పరిణామాలపై నిపుణులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతారు. ఇందులో భాగంగానే చేపట్టిన కంట్రోల్డ్ టెస్టింగ్ (నియంత్రిత పరీక్షలు) సమయంలో చైనాకు చెందిన జెడ్.ఏఐ సంస్థకు చెందిన ఏఐ మోడల్ ప్రవర్తన పరిశోధకులను విస్మయానికి గురిచేసింది. మనుషుల ప్రమేయం లేకుండానే స్వయంగా నిర్ణయాలు తీసుకోగల ఈ మోడల్ డిజిటల్ నెట్‌వర్క్‌లలోని లోపాలను ఆసరాగా చేసుకొని కాంప్లెక్స్ సైబర్ దాడికి పాల్పడింది. అత్యంత కఠినమైన భద్రతా వలయాలు, నిబంధనల మధ్య నిర్వహించిన ఈ పరీక్షల్లో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా తనంతట తానుగా వ్యవహరించడం టెక్ వర్గాల్లో కలవరం రేపుతోంది.

**భద్రతా నిపుణుల ఆందోళనలు**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నమూనాలు వేగంగా పరిపక్వత చెందుతుండటం, ఓపెన్-వెయిట్ ఆర్కిటెక్చర్‌ల ద్వారా వాటిని ఎవరైనా సులభంగా డౌన్‌లోడ్ చేసుకుని తమ అవసరాలకు తగ్గట్టు మార్చుకునే అవకాశం ఉండటం సైబర్ సెక్యూరిటీకి సవాల్‌గా మారుతోంది. కొన్ని సందర్భాల్లో ఈ ఏఐ టూల్స్ కోడ్ విశ్లేషణ, ఎర్రర్‌లను గుర్తించడంలో ఎంత వేగంగా పనిచేస్తున్నాయో, అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే విధ్వంసం సృష్టించడంలోనూ అంతే ప్రమాదకరంగా మారుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## అమాంతం పడిపోయిన గూగుల్ షేర్లు.. రూ.26 లక్షల కోట్లు ఆవిరి

**ఇంటర్నెట్‌డెస్క్:** టెక్ దిగ్గజం గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ షేర్లు అమాంతం క్షీణించాయి బుధవారం (అమెరికా కాలమానం ప్రకారం) ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే 11 శాతం వరకు పడ్డాయి. ఏఐ సేవలకు భారీగా డిమాండ్ ఉన్నప్పటికీ.. పెట్టుబడి నష్టాలు, పెరుగుతున్న ఖర్చులతో మదుపర్లకు లాభాలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. దాంతో ఆల్ఫాబెట్ త్రైమాసిక ఫలితాలు వాల్‌స్ట్రీట్ అంచనాలను అందుకోలేకపోయాయి. ఫలితంగా అమెరికా మార్కెట్లలో ఆల్ఫాబెట్ షేర్లు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్నాయి. కంపెనీ మార్కెట్ విలువలో 280 బిలియన్ డాలర్ల సంపద ఆవిరయింది. అంటే భారత కరెన్సీలో ఆ మొత్తం దాదాపు రూ.26 లక్షలకోట్లు మూడో త్రైమాసికంలో ఆల్ఫాబెట్‌కు గూగుల్ క్లౌడ్ విభాగం నుంచి వచ్చిన ఆదాయం 30.7 బిలియన్ల డాలర్లకు చేరింది. గూగుల్ సెర్చ్, యూట్యూబ్ విభాగాల ఆదాయంలో వృద్ధి ఆశించిన స్థాయిలో లేకపోయినా.. క్లౌడ్ ఆదాయంతో సర్దుబాటు అయ్యింది. అయితే, ఈ ఫలితాలు పెట్టుబడిదారులను మాత్రం




మెప్పించలేపోకపోయాయి. కంపెనీ మొత్తం ఆదాయంలో వృద్ధి కనిపించినా.. నికర లాభాలు, ఒక్కో షేర్‌పై వచ్చే లాభం అంచనాల కంటే తక్కువగా నమోదయ్యాయి. ఏఐ, క్లౌడ్ సదుపాయాలను విస్తరించేందుకు ఆల్ఫాబెట్ భారీగా ఖర్చుచేస్తోంది. దాంతో నగదు లభ్యత తగ్గిపోవడం పెట్టుబడిదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. అలాగే పెట్టుబడులకు తగ్గట్టుగా సమీపకాలంలో లాభాలు వస్తాయా..? అనే అనుమానాల కారణంగా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

# అత్యంత విలువైన ఐపీఎల్ ఫ్రాంచైజీగా ముంబై..
# ప్రతి ఫ్రాంచైజీ విలువ రూ.14,000 కోట్లకు పైనే!

**అత్యంత విలువైన ఐపీఎల్ ఫ్రాంచైజీగా రూ.20,000 కోట్లతో ముంబై ఇండియన్స్**

**ప్రతి ఐపీఎల్ జట్టు విలువ 1.5 బిలియన్ డాలర్లకు పైమాటే**

**విలువలో ముంబై తర్వాత స్థానాల్లో ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్**

**వృద్ధి రేటులో అమెరికా ఎన్ఎఫ్ఎల్, ఎన్బీఏ లీగ్‌లను అధిగమించిన ఐపీఎల్**

**ఫ్రాంచైజీల ప్రధాన ఆదాయ వనరు బీసీసీఐ మీడియా హక్కుల వాటా**

ప్రపంచ క్రీడా యవనికపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. తాజాగా స్పోర్టికో నివేదిక ప్రకారం, ముంబై ఇండియన్స్ (ఎంఐ) ఫ్రాంచైజీ 2.1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 20,008 కోట్లు) అద్భుతమైన విలువతో ప్రపంచంలోనే అత్యంత విలువైన ఐపీఎల్ జట్టుగా అగ్రస్థానంలో నిలిచింది. ఈ నివేదిక ప్రకారం.. ఐపీఎల్‌లోని ప్రతి ఫ్రాంచైజీ విలువ ఇప్పుడు కనీసం 1.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 14,292 కోట్లు) మార్కును దాటడం విశేషం.

విలువ పరంగా ముంబై ఇండియన్స్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 1.85 బిలియన్ డాలర్లతో (రూ. 17,626 కోట్లు) రెండో స్థానంలో, చెన్నై సూపర్ కింగ్స్ 1.75 బిలియన్ డాలర్లతో (రూ. 16,674 కోట్లు) మూడో స్థానంలో నిలిచాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ 1.73 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో ఉండగా, ఢిల్లీ క్యాపిటల్స్ 1.7 బిలియన్ డాలర్లతో లీగ్ సగటు విలువకు సమానంగా ఉంది. మిగతా జట్లలో రాజస్థాన్ రాయల్స్ (1.65 బిలియన్ డాలర్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (1.62 బిలియన్ డాలర్లు), గుజరాత్ టైటాన్స్ (1.58 బిలియన్ డాలర్లు), పంజాబ్ కింగ్స్ (1.53 బిలియన్ డాలర్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2008లో ఐపీఎల్ ప్రారంభమైన నాటి నుంచి ఫ్రాంచైజీల విలువలో అసాధారణ వృద్ధి నమోదైంది. గత 18 ఏళ్లలో లీగ్ ఫ్రాంచైజీల విలువ ఏకంగా 1,800% పెరిగింది. ఇదే సమయంలో అమెరికాకు చెందిన ప్రముఖ స్పోర్ట్స్ లీగ్‌లైన ఎన్ఎఫ్ఎల్ (800%), ఎన్బీఏ (1700% లోపు) వృద్ధి రేటు కంటే ఇది చాలా ఎక్కువ కావడం విశేషం. ముంబై ఇండియన్స్ విలువ కొన్ని నార్త్ అమెరికన్ స్పోర్ట్స్ ఫ్రాంచైజీలైన డెట్రాయిట్ టైగర్స్, వాంకోవర్ కానక్స్ కంటే అధికంగా ఉండటం ఐపీఎల్ బ్రాండ్ బలాన్ని సూచిస్తోంది.

**ఫ్రాంచైజీలకు ఆదాయం ఎలా వస్తుంది?**

ఐపీఎల్ జట్లకు ప్రధాన ఆదాయ వనరు బీసీసీఐ నుంచి వచ్చే సెంట్రల్ రెవెన్యూ పూల్. ముఖ్యంగా బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియా హక్కుల ద్వారా బీసీసీఐకి భారీ ఆదాయం సమకూరుతుంది. ఇందులో సగం వాటాను బోర్డు ఉంచుకుని, మిగిలిన మొత్తంలో దాదాపు 90% అన్ని ఫ్రాంచైజీలకు సమానంగా పంచుతుంది. మరో 10% జట్ల ప్రదర్శన ఆధారంగా లభిస్తుంది. దీని ద్వారా ప్రతి ఫ్రాంచైజీకి ఏటా సుమారు 50-55 మిలియన్ డాలర్లు (రూ. 476 కోట్ల నుంచి రూ. 523 కోట్ల వరకు) అందుతాయి. ఇది కాకుండా టికెట్ల అమ్మకాలు, స్పాన్సర్‌షిప్‌లు, వాణిజ్య భాగస్వామ్యాల ద్వారా కూడా జట్లు అదనపు ఆదాయాన్ని పొందుతాయి. వేలంలో ఆటగాళ్ల జీతాలపై పరిమితులు ఉండటం, నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండటంతో ఫ్రాంచైజీలు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. కొన్ని జట్ల లాభాల మార్జిన్ 30% దాటుతుండటంతో ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులుగా మారాయి.

## స్పోర్ట్స్

### ముంబై ఇండియన్స్‌లో భారీ ప్రక్షాళన.. కోచింగ్ బృందం నుంచి మలింగ ఔట్!

**ముంబై ఇండియన్స్ కోచింగ్ బృందం నుంచి మలింగ, మాంబ్రే, హాప్‌కిన్‌సన్ తొలగింపు**

**కొత్త హెడ్ కోచ్‌గా పొలార్డ్ నియామకం తర్వాత కీలక మార్పులు**

**ఆటగాడిగా, కోచ్‌గా ముంబైతో మలింగకు ఉన్న సుదీర్ఘ అనుబంధం ముగింపు**

**భారత జట్టు మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే కూడా వీడ్కోలు**

**ఐపీఎల్ 2027 సీజన్ కోసం సహాయక సిబ్బందిని పునర్‌వ్యవస్థీకరిస్తున్న ఫ్రాంచైజీ**



ఐపీఎల్ చరిత్రలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులు చేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. బౌలింగ్ కోచ్‌లైన లసిత్ మలింగ, పరాస్ మాంబ్రేతో పాటు ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హాప్‌కిన్‌సన్ జట్టును వీడుతున్నట్లు తెలిపింది. మహేల జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ముంబై ఇండియన్స్ చరిత్రలో అత్యంత ఐకానిక్ ఆటగాళ్లలో ఒకరిగా గుర్తింపు పొందిన మలింగ నిష్క్రమణతో ఒక శకం ముగిసినట్లయింది. శ్రీలంకకు చెందిన ఈ దిగ్గజ ఫాస్ట్ బౌలర్, ముంబై నాలుగుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలవడంలో, 2011లో ఛాంపియన్స్ లీగ్ టీ20 విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆటగాడిగా రిటైర్ అయ్యాక, 2018లో జట్టుకు మెంటార్‌గా సేవలందించాడు. తొమ్మిదేళ్ల పాటు బౌలింగ్ కోచ్‌గా ఉన్న షేన్ బాండ్ స్థానంలో, 2024 ఐపీఎల్ సీజన్‌కు ముందు ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా మలింగ తిరిగి జట్టులోకి వచ్చాడు. ఈ మధ్యలో రెండేళ్ల పాటు రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కూడా కోచ్‌గా పనిచేశాడు. ఇక, టీమిండియా మాజీ పేసర్ పరాస్ మాంబ్రే రెండు విడతల్లో ముంబై ఇండియన్స్‌కు సేవలందించాడు. నవంబర్ 2021 నుంచి జులై 2024 వరకు భారత జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించి, టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. ఇంగ్లండ్ మాజీ ఫీల్డింగ్ కోచ్ అయిన కార్ల్ హాప్‌కిన్‌సన్ 2025 సీజన్‌కు ముందు జట్టుతో కలిశాడు. ఈ సందర్భంగా ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. "జట్టుకు, ముంబై ఇండియన్స్ కుటుంబానికి లసిత్, పరాస్, కార్ల్ అందించిన సేవలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. వారి భవిష్యత్ ప్రయత్నాల్లో విజయం సాధించాలని కోరుకుంటున్నాం" అని పేర్కొంది. ఈ మార్పులతో ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ సరికొత్త సహాయక బృందంతో బరిలోకి దిగేందుకు

### ఒత్తిడి బౌలర్‌కే, నాకు కాదు..
### తొలి బంతి నుంచీ బాదడమే: తిలక్ వర్మ



భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మ తన కొత్త బ్యాటింగ్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన తాను, ప్రస్తుతం జట్టు అవసరాల రీత్యా ఐదు లేదా ఆరో స్థానంలో ఫినిషర్‌గా వస్తున్నానని, దీనివల్ల తన ఆలోచనా విధానం, ఆటతీరు పూర్తిగా మారాయని తెలిపాడు. న్యూజిలాండ్‌తో నాలుగో టీ20కి ముందు తిలక్ మీడియాతో మాట్లాడాడు. "గతంలో మూడో స్థానంలో ఆడేటప్పుడు క్రీజులో కుదురుకోవడానికి కొంత సమయం తీసుకునేవాడిని. కానీ ఇప్పుడు ఐదు, ఆరు స్థానాల్లో వస్తుండటంతో, వీలుంటే తొలి బంతి నుంచే బౌండరీ కొట్టాలని ఆలోచిస్తున్నా. లేదంటే, మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లడంపై దృష్టి పెడతాను. మొదట్లో సింగిల్స్, డబుల్స్ తీస్తూ, గ్యాప్స్‌లో ఫోర్లు కొట్టే ప్రయత్నం చేస్తాను" అని తిలక్ వర్మ వివరించాడు. తనలో పవర్ గేమ్ ఎప్పుడూ ఉందని, అయితే కొత్త పాత్రకు అనుగుణంగా మారానని చెప్పాడు. న్యూజిలాండ్‌తో రెండో టీ20లో కేవలం 26 బంతుల్లో 51 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించడంపై తిలక్ స్పందించాడు. "డెత్ ఓవర్లలో బ్యాటర్‌గా నా కంటే బౌలర్‌పైనే ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. ఆ సానుకూల దృక్పథం నా మదిలో ఎప్పుడూ ఉంటుంది. ఒత్తిడిలో ఉన్న బౌలర్ కచ్చితంగా పరుగులు ఇస్తాడని నమ్ముతాను" అని అన్నాడు. ఆ మ్యాచ్‌లో నితీశ్ రెడ్డితో కలిసి ఏడో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన విషయాన్ని గుర్తుచేసుకున్నాడు. "మనం ఇక్కడి నుంచి మ్యాచ్ గెలిపిస్తే ఆ మజానే వేరుగా ఉంటుంది. చివరి వరకు ఉండి చూద్దాం అని నితీశ్‌తో చెప్పాను" అని తెలిపాడు. వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన వెంటనే న్యూజిలాండ్‌కు రావడంతో అక్కడి పరిస్థితులకు, టైమ్ జోన్‌కు అలవాటు పడటం సులువు కాదని, కానీ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నప్పుడు సాకులు చెప్పకూడదని తిలక్ అన్నాడు. "గౌతమ్ గంభీర్ సర్ సమావేశంలో స్పష్టంగా చెప్పారు. ఇది సుదీర్ఘ పర్యటన అని, టీ20 జట్టుగా మనం నిర్దేశించే ప్రమాణాలు వన్డే, టెస్ట్ జట్లకు ఊపునిస్తాయని అన్నారు"